విలేఖరులు కావలెను

ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారధ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..

స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com



ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక

TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :66 నల్గొండ ఆదివారం 25-05-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ పేజీలు : 4 వెల : రూ.1/-


## తెలంగాణలో నిరంతర విద్యుత్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




బెంగళూరు : తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వివరించారు. బెంగళూరులో కేంద్ర విద్యుత్ మంత్రుల ఆధ్వర్యంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ రంగ అభివృద్ధిపై అనేక అంశాలను ఈ సందర్భంగా చర్చించారు. విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్ర పురోగతి, ప్రణాళికలను వివరిస్తూ, ఇంధన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచడం, పరిశుభ్ర ఇంధన మార్గంలో వేగంగా సాగేందుకు తగిన కార్యాచరణలపై రాష్ట్రాలు, కేంద్రం కలసి చర్చించడానికి ఈ సదస్సు విలువైన వేదికగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయం వ్యక్తం చేశారు.

చర్చ సాగిందిలా..

విద్యుత్ ప్రసార మౌలిక సదుపాయాల బలోపేతం:రాష్ట్రంలోని అంతర్గత విద్యుత్ ప్రసార నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం ద్వారా పెరుగుతున్న డిమాండ్‌కి తగిన విధంగా మరియు వివిధ విద్యుత్ వనరుల సమన్వయానికి అనుకూలంగా చర్యలు చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణలో ప్రసార లైన్లు మరియు ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యంలో గణనీయమైన విస్తరణపై ప్రణాళికలను ఈ సందర్భంగా వివరించారు. 2034-35 వరకు దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం కూడా చర్చకు వచ్చింది.

ఆపరేషనల్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం

విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు మరియు ఆర్థిక స్థితిని మెరుగుపరిచే వ్యూహాలపై చర్చ జరిగింది. సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలను తగ్గించడం, విద్యుత్ రంగ ఆర్థిక స్థిరతను నిర్ధారించడం తద్వారా పెట్టుబడులకు మరియు సేవల అందించడంలో నిరంతరత ఉండేలా చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టారు.

ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధి

ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాల్సిన అవసరాన్ని సదస్సులో చర్చించారు. ఛార్జింగ్ స్టేషన్లకు కనెక్షన్ ప్రక్రియను సులభతరం చేయడంపై తెలంగాణ రాష్ట్రం తీసుకుంటున్న చర్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ వ్యవస్థ అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించారు.

గ్రిడ్ భద్రత మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం

విద్యుత్ గ్రిడ్‌లో సైబర్ భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందన సామర్థ్యాన్ని పెంచడం వంటి అంశాలు చర్చించారు. ఏ పరిస్థితుల్లోనైనా నాణ్యమైన మరియు నమ్మదగిన విద్యుత్ సరఫరా నిర్ధారించేందుకు బలమైన వ్యవస్థలు అవసరమన్న అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రం చూపిస్తున్న ప్రొయాక్టివ్ దృష్టికోణాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, పంప్‌డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపరచే ప్రణాళికలపై కూడా వివరించారు. రాష్ట్రాలు మరియు కేంద్రం కలిసి పనిచేయడం ద్వారా జాతీయ ఇంధన లక్ష్యాలను సాధించవచ్చన్న విషయం ఈ సదస్సులో స్పష్టమైంది. సమావేశంలో కేంద్ర ఇంధన శాఖ మంత్రి మనోహర్ లాల్, కేంద్ర ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యస్సో నాయక్, కర్ణాటక విద్యుత్ శాఖ మంత్రి కే.జే జార్జ్, తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌కి పరిమితమయ్యారు




హైదరాబాద్,ఎమ్మెల్సీ కవిత మాజీ సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖ వ్యవహారం తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇంట్లో కుంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతం అవుతున్నాడని, ఎకు మేకై మరో పవర్ సెంటర్ రావడంతో మతిభ్రమించి, రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ మాట్లాడారని ఆయన మండిపడ్డారు. కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికి కేటీఆర్, సీఎం రేవంత్ పై ఆరోపణలు చేశాడని, కేటీఆర్ ముందు ఇంట్లో రగులు నాకు ఇప్పటిని సరిపెట్టుకోవాలన్నారు మహేష్ గౌడ్. పది సంవత్సరాల టిఆర్ఎస్ తప్పిదాలను కవిత తప్పులను ఎత్తి చూపిందని, టీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..కాలేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో, కేటీఆర్ భయపడుతున్నాడని, బీఆర్ఎస్ కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయని, బిఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందన్నారు మహేష గౌడ్. కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదును కోసం హరీష్ రావు ఎదురు చూస్తున్నారని, దిక్కుతోచని స్థితిలో కెసిఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారన్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలని, పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే, కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

## కర్నాటకలో లొల్లి.. తెలంగాణాలో మౌనం..




హైదరాబాద్ : నేషనల్ హెరాల్డ్ కేసులు డీకే శివకుమార్ పై కర్ణాటక బిజెపి నేతలు విరుచుకుపడుతున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. కానీ విచిత్రంగా అదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రేవంత్ రెడ్డిని మాత్రం తెలంగాణ బిజెపి నేతలు ఒక్క మాట అనడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు అంతా మౌనంగా మారిపోయారు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇది కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉన్న అపురూపమైన సంబంధానికి నిదర్శనం. తెలంగాణ బిజెపి ఎంపీలు చేస్తున్న భూదందా అక్రమాలకు రేవంత్ రెడ్డి వత్తాసు పలుకుతున్నందుకే మౌనమా? కేంద్ర మంత్రులతో కలిసి తెలంగాణ బిజెపి నేతలు చేస్తున్న అవినీతి కార్యకలాపాలకు రేవంత్ సపోర్ట్ చేస్తున్నందుకే మౌనమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ మంత్రులను మోడీ ఎందుకు కాపాడుతున్నారు..?

పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు జరిపి దాదాపు సంవత్సరం అవుతుంది. కానీ ఇప్పటిదాకా అటు ఈడీ వైపు నుంచి కానీ ఇటు పొంగులేటి వైపు నుంచి కానీ ఒక్క ప్రకటన కూడా రాలేదు. కాంగ్రెస్ మంత్రులపై చర్యలు తీసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు, అటు ప్రభుత్వ ప్రభుత్వానికి ఎందుకు మొహమాటం..? కాంగ్రెస్ మంత్రులను మోడీ ఎందుకు కాపాడుతున్నారు..? పొంగులేటి ఇంట్లో డబ్బులు లెక్కబెట్టడానికి కౌంటింగ్ మిషన్‌లను కూడా తీసుకపోతున్న విజువల్స్ మీడియాలో వచ్చాయి. ఇప్పటిదాకా ఈ విషయంలో బిజెపి స్పందించలేదు అని కేటీఆర్ అన్నారు.

వాల్మీకి స్కాం కూడా బ్రహ్మ రహస్యంగానే మిగిలిపోయింది..

రూ. 187 కోట్ల వాల్మీకి కుంభకోణంలో కర్ణాటకలో అరెస్టులు జరిగాయి. అందులో రూ. 45 కోట్లు తెలంగాణకు బదిలీ అయ్యాయి. ఆ రూ. 45 కోట్లు అందుకున్న కాంగ్రెస్ నాయకుల పేర్లు ఇప్పటిదాకా బయటికి రాలేదు. వాళ్లను విచారించాలని ఇప్పటిదాకా ఈడీ అనుకోలేదు. రూ. 45 కోట్లు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు చేరాయని రిమాండ్ డైరీలో ఈడీ రాసింది. ఆ డబ్బులను లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి వాడారు అని స్పష్టం చేసింది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కుతో వాల్మీకి స్కాం కూడా బ్రహ్మ రహస్యంగానే మిగిలిపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు..

2024 మే 10న తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని రాహుల్ %-% రేవంత్ రెడ్డి టాక్స్ వసూలు అందించే. ఈ విషయంలో ఇప్పటిదాకా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. సివిల్ సప్లై స్కామ్‌లో జరిగిన కుంభకోణాన్ని మేము ఆధారంతో సహా బయటపెట్టాం. ఈ సివిల్ సప్లై స్కామ్‌లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం స్పందించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏవీ కూడా విచారణ జరపడానికి ముందుకు రావడం లేదని తెలిపారు.

కాంగ్రెస్ నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఎలాంటి అర్హతలు లేకపోయినా రూ. 1137 కోట్ల విలువైన అమృత్ టెండర్లను అక్రమంగా కేటాయించారని మేము స్వయంగా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌ను కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా కనీసం ఒక్క మాట కూడా కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల విషయంలో ఫైనాన్షియల్ ఫ్రాడ్ ఉంది సెంట్రల్ ఎంపవర్ కమిటీ స్పష్టంగా నివేదిక ఇచ్చింది సూచించింది. ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రతిపక్ష నేతలపై మెరుపు వేగంతో స్పందించే కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలు ఇక్కడ కాంగ్రెస్ నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎవరు ఎవరితో కుమ్మక్కవుతున్నారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

నెల రోజుల తర్వాత మా కార్యాచరణను ప్రారంభించాం..

అమృత కుంభకోణంలో రేవంత్ రెడ్డి బామ్మర్దిని కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఆర్ఆర్ టాక్స్ పేరుతో బిల్డర్ల దగ్గర రూ. 200లు వసూలు చేస్తున్నా ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. సివిల్ సప్లై స్కామ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుతున్నది కేంద్రం మోడీ ప్రభుత్వమే. సెంట్రల్ ఎంపవర్ కమిటీ రికమండేషన్ ఇచ్చిన తర్వాత కూడా కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది. ఇప్పుడు ఈ నేషనల్ హెరాల్డ్ కేసులోనైనా బిజెపి ప్రభుత్వం స్పందిస్తుందో లేదో వేచి చూస్తాం. ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయడం గవర్నర్‌ను కలిసి మేము కోరుతాం. ఇన్ని రోజుల నుంచి రక్షణ కవచం లాగా రేవంత్ రెడ్డిని కాపాడుతున్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే నెల రోజుల తర్వాత మా కార్యాచరణను ప్రారంభించాం. బిజెపిని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగడతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## 2029 నాటికి ఎపిలో పేదరికం లేకుండా చేస్తాం...



న్యూఢిల్లీ : ఏపీలో 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నేడు ప్రారంభమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన గవర్నర్‌లు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. సమావేశంలో వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై చంద్రబాబు నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించి, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ నీతి ఆయోగ్ ప్రసంగాన్ని ఏపీ సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన స్వర్ణాంధ్ర సాకారంపై పవన్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో ప్రస్తావించారురాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్టు వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా ఏపీ సీఎం కోరారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు.

చంద్రబాబు సూచనలకు మోదీ ప్రశంసలు..

సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.

## కవిత చెప్పిన దెయ్యం ఆయనే.. సీతక్క కౌంటర్



హైదరాబాద్, మే 24: అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు. కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ తీవ్ర దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖపై అధికార పార్టీ నేతలు స్పందిస్తూ.. ఇదంతా డ్రామా అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్‌పై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై కూడా మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తున్న కవిత లేఖ, కేటీఆర్ కామెంట్స్‌పై మంత్రి సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్‌కు చిన్న మెదడు చితికిపోయిందంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో కమీషన్ తీసుకున్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందుకు రావడానికి ఎందుకు అని ప్రశ్నించారు. గ్లోబెల్స్ ప్రచారంలో కేటీఆర్‌ను మించిన వారు లేరని, కేటీఆర్‌కు గ్లోబెల్ అవార్డు ఇవ్వాలని కామెంట్స్ చేశారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని విమర్శించారు. కవిత అన్న దెయ్యం కేటీఆరే కావొచ్చు అంటూ అనుమానం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు. కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ప్రశంసల కోసమే... ఈడీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ కేసు బుక్ చేశారని తెలిపారు. యుద్ధంలో ట్రంప్ నీతిని మోదీ అమలు చేస్తున్నారని తెలిపారు. అబద్ధాన్ని నిజం చేయడం కోసం కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కేటీఆర్ మర్చిపోయారన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కేటీఆర్‌కు నీతి నిజాయితీ ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు సహాయం చేస్తే తప్పా అని నిలదీశారు. గులాబీ కూలీల రూపంలో దోచుకున్న డబ్బు ఎక్కడిదో సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

### ఢిల్లీకి ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన

దేశ రాజధాని ఢిల్లీకి కేంద్ర వాతావరణ శాఖ ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన చేసింది. ముందస్తు రుతుపవనాల రాక కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఆది, సోమవారాల్లో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఆకాశం మేఘావృతం అయి ఉంటుందని.. ఉరుములు, తుఫానులు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో గంటకు 76 కి.మీ వేగంతో గాలులు వీచడంతో పాటు బలమైన దుమ్ము తుఫాను వీచే

## దేశంలో ఆసుపత్రులను అప్రమత్తం చేసిన ఆరోగ్య శాఖ అధికారులు..

హైదరాబాద్, వైరస్ మహమ్మారి మరోసారి పంజా విసురుతోంది. ఇటీవలే ప్రపంచ వ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. భారత్‌లోనూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 270కిపైగా యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయా రాష్ట్రాలు ఆసుపత్రులను (ఆసుపత్రులు) అప్రమత్తం చేశాయి. తగినన్ని బెడ్లు, ఆక్సిజన్ ??సిలిండర్లు, టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్‌లను అందుబాటులో ఉంచాలని, వైద్యశాలను అందుబాటులో ఉంచింది.

ఢిల్లీలో మూడేళ్ల తర్వాత తొలిసారి..

దేశ రాజధాని ఢిల్లీలో ముగియగానే తొలిసారిగా ఈ నెలలో 23 కొత్త కేసులు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. తాజా వేరియెంట్ సాధారణ ఇన్ఫ్లుఎంజా లాంటిది మాత్రమే అని ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి పంకజ్ సింగ్ అన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మరోవైపు ఢిల్లీ - ఎన్సీఆర్ నగరాలైన నోయిడా, ఘజియాబా ద్‌లోనూ వైరస్‌కు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. నోయిడాలో ఇవాళ తొలి కేసు నమోదైంది. 55 ఏళ్ల వ్యక్తికి పాజిటివ్ తేలింది. అటు ఘజియాబాద్‌లోనూ నాలుగు పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. దేశంలోనే అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కోవిడ్ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. దీంతో ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. అంతేకాదు రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో మాస్క్‌లను తప్పనిసరి చేశారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే ముఖానికి మాస్క్ ధరించాలన్నారు. ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించింది. మరోవైపు కర్ణాటకలో కూడా కొవిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయి. రాష్ట్రంలో 35 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పాజిటివ్ తేలిన వారిలో తొమ్మిది నెలల శిశువు కూడా ఉంది. మహారాష్ట్ర ముంబైలోనూ 95 పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. కోవిడ్ కేసులు పెరుగుతున్నప్పటికీ ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



## సంపాదకీయం

**ఆదివారం 25-05-2025**

### ట్రంప్ కాయిన్లు... లోగుట్టు ఏంటి?

క్రిప్టోకాయిన్ గురించి అందరం విన్నాం. ఇప్పుడు మీమ్ కాయిన్ గురించి, అందునా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీమ్ కాయిన్ గురించి తెలుసుకోవాల్సి ఉంది. దాని గురించి ట్రంప్ తన ట్రూత్ సోషల్ ద్వారా ప్రచారం చేశారు. మరోవైపు ఆయన కుటుంబం పాకిస్థాన్‌తో క్రిప్టో లావాదేవీలు చేస్తుండటం గమనార్హం!క్రిప్టోకాయిన్ గురించి అందరం విన్నాం. ఇప్పుడు మీమ్ కాయిన్ గురించి, అందునా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీమ్ కాయిన్ గురించి తెలుసుకోవాల్సి ఉంది. దాని గురించి ట్రంప్ తన ట్రూత్ సోషల్ ద్వారా ప్రచారం చేశారు. మరోవైపు ఆయన కుటుంబం పాకిస్థాన్‌తో క్రిప్టో లావాదేవీలు చేస్తుండటం గమనార్హం!అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడానికి మూడు రోజుల ముందు డాలర్‌ట్రంప్ అనే పేరుతో మీమ్ కాయిన్‌ను ట్రంప్ ప్రవేశపెట్టారు. బిట్ కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీల మాదిరిగా మీమ్ కాయిన్లకు బలమైన ఆర్థిక పునాది ఉండదు- ఆన్‌లైన్ హంగూ ఆర్భాటం, స్పెక్యులేషన్ తప్ప. మొత్తం 100 కోట్ల మీమ్ కాయిన్లను జారీచేయగా, వాటిలో 80 కోట్ల కాయిన్లు ట్రంప్‌నకు చెందిన రెండు కంపెనీల చేతిలో ఉన్నాయి. సహజంగానే ట్రంప్ ఈ మీమ్ కాయిన్‌కు బాగా ప్రచారం చేసి దాని విలువ పెంచేశారు. మే 22న ట్రంప్ ఏర్పాటుచేసే విందులో పాల్గొనే మహాద్భాగ్యం కోసమే 220 మంది బడా వ్యాపారులు మీమ్ కాయిన్స్‌ను కొన్నారు. వారిలో చాలామంది చైనా వంటి దేశాలకు చెందినవారే.

భారీ కుంభకోణం?

టిక్‌టాక్ ఈ-కామర్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ఓ చైనా కంపెనీ సైతం ట్రంప్ మీమ్ కాయిన్లను కొనుగోలు చేసింది. టిక్‌టాక్‌ను అమెరికాలో నిషేధించే విషయమై ట్రంప్ ఆలోచనచేస్తున్న సమయంలో ఈ కొనుగోలు జరగడం గమనించాలి. 0.18 డాలర్ల ఆరంభ ధరకు జారీ అయిన 'డాలర్‌ట్రంప్' విలువ కొద్ది రోజుల్లోనే 75 డాలర్లకు పెరిగిపోయి, మే 17కల్లా 16 డాలర్లకు పడిపోయింది. ట్రంప్ తన మీమ్ కాయిన్ గురించి ప్రకటించడానికి రెండు నిమిషాల ముందు ఒక అజ్ఞాత వ్యాలెట్ 10 లక్షల డాలర్ల విలువైన కాయిన్స్‌ను కొని, రెండు రోజుల తరవాత 10.9 కోట్ల డాలర్లకు అమ్మేసింది. ట్రంప్ కంపెనీయే ఆ పని చేసిందన్న అనుమానం రేగుతోంది. ట్రంప్ విందులో పాల్గొనదానికని మీమ్ కాయిన్ కొన్నవారిలో దాదాపు సగంమంది తమకు విందులో వెంటనే సీట్లు నిర్ధారణ అయిన వెంటనే వాటిని అమ్మేసుకున్నారు లేదా వేరే వ్యాలెట్లకు బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో మదుపరులకు 200 కోట్ల డాలర్ల నష్టం వాటిల్లిందని అంచనా.దేశాధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి తన పేరును మీమ్ కాయిన్ రూపంలో అమ్ముకుని సొమ్ముచేసుకోవడం వెనక పెద్ద అవినీతి కుంభకోణమే ఉందంటున్నారు. ఉదాహరణకు ట్రంప్ మీమ్ కాయిన్‌ను కొన్న ప్రముఖుల్లో ఒకరైన జస్టిన్ సన్- హాంకాంగ్‌కు చెందిన క్రిప్టో వ్యాపారి. క్రిప్టో మోసానికి పాల్పడ్డాడని 2023లో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) ఆయనపై విచారణ చేపట్టింది. ట్రంప్ రెండోసారి దేశాధ్యక్షుడైన తరవాత అది నిలిచిపోయింది. ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ జూనియర్, అల్లుడు జేరెడ్ కష్నర్‌లు 2024లో ప్రారంభించిన క్రిప్టో కంపెనీ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్‌లో జస్టిన్ సన్ పెట్టుబడి పెట్టారు. బహుశా క్రిప్టో వ్యాపారాన్ని అత్యంత లాభదాయకంగా మార్చే నిబంధనలు లేదా చట్టాన్ని ట్రంప్ సర్కారు తీసుకురానుందన్న అంచనాలు వినవస్తున్నాయి. దాన్నుంచి లబ్ధి పొందడానికి కాబోలు ఎరిక్, డొనాల్డ్ జూనియర్‌లు అమెరికన్ బిట్ కాయిన్ ఇన్‌కార్పొరేటెడ్ పేరుతో ఈ ఏడాది మార్చిలో కొత్త బిట్‌కాయిన్ మైనింగ్ కంపెనీని స్థాపించారు.

ట్రంప్ కుమారుల కంపెనీలు భారత్ పొరుగున గూడుపుఠాణి చేస్తున్నాయి. వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ అధికారులు ఏప్రిల్ 26న ఇస్లామాబాద్ వచ్చి పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్ (పీసీసీ)తో వ్యాపార ఒప్పందం కుదుర్చుకున్నారు. పాక్‌లో బ్లాక్‌చెయిన్ నవీకరణ, స్టేబుల్ కాయిన్ వంటి క్రిప్టో కార్యకలాపాలను విస్తరించడమే ఈ ఒప్పంద లక్ష్యం. ఇది పాకిస్థాన్ ప్రధాన సైన్యాధికారి జనరల్ అసిం మునీర్ సమక్షంలో జరగడం ఆశ్చర్యకరం. దీనికి నాలుగు రోజుల ముందు పహల్గాం ఉగ్రదాడి జరిగింది. అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సందర్భంలో, ఉభయులనూ సమాధానపరచి కాల్పుల విరమణకు ఒప్పించింది తానేనని ట్రంప్ ప్రచారం చేసుకున్నారు. మరోవైపు ఏప్రిల్ ఆరంభంలోనే బినాన్స్ క్రిప్టో ఎక్స్ఛేంజ్ వ్యవస్థాపకుడు చాంగ్ పెంగ్ ఝావో- పాక్ క్రిప్టో కౌన్సిల్‌కు ముఖ్య సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. చాంగ్ పెంగ్ అక్రమ ధన చలామణి నేరానికి అమెరికాలో జైలు శిక్షను ఎదుర్కొం టున్నారు. అలాంటి వ్యక్తి మార్గదర్శకత్వం వహిస్తున్న పాక్ క్రిప్టో కౌన్సిల్‌తో ట్రంప్ కుమారులు లావాదేవీలు జరపడం పలు సందేహాలకు తావిస్తోంది.

అప్రమత్తత అత్యవసరం

డొనాల్డ్ జూనియర్ మిత్రుడైన జెంట్రీ బీచ్ పాకిస్థాన్, బంగ్లాదేశ్, తుర్కియేలతో పెట్టుబడి, వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడం మరొక కీలక పరిణామం. ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన కొద్దిరోజులకే జెంట్రీ పాకిస్థాన్ వచ్చారు. దక్షిణాసియా ప్రాంతంలో అమెరికా ప్రతినిధి పాకిస్థానేనని ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఊదరగొట్టారు. కరాచీ, ఇస్లామాబాద్‌లలో స్థిరాస్తి రంగంలో భారీ పెట్టుబడులు పెడతానన్నారు. సింధు పరీవాహక ప్రాంతంలో 50 లక్షల కోట్ల డాలర్ల విలువైన బంగారం నిక్షేపాలు ఉన్నట్లు వార్తలొచ్చాయి. వాటి వెలికితీతకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇంకా కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, రక్షణ రంగాలకు కీలకమైన అరుదైన లోహాలను తవ్వితీయడానికీ పాక్‌తో జెంట్రీ బీచ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. పాక్‌తోపాటు బంగ్లాదేశ్, తుర్కియేలతో కూడా చమురు, ఖనిజ వనరుల రంగాల్లో ఒప్పందాలపై బీచ్ సంతకం చేశారు. ఏతావాతా భారత్ పట్ల శత్రు వైఖరి అవలంబిస్తున్న పాక్, బంగ్లా, తుర్కియేలతో అంటకాగుతూనే ఇండియాకు

# మళ్లీ విఫలమైన యూరప్



యూరప్,మన విక్రమార్కుని బేతాళ కథలు ఇంగ్లీషు, తదితర విదేశీ భాషలలోకి అనువాదమయాయో లేదో తెలియదు. ఒకవేళ అయిఉంటే ప్రస్తుత ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను ఏదో విధంగా లొంగదీయాలనే యూరోపియన్ దేశాల విశ్వప్రయత్నాలను, ఆ ప్రయత్నాలు ప్రతిసారి విఫలం కావటాన్ని ప్రపంచ జర్నలిస్టులు, నిపుణుల ఆ కథలతో పోల్చి ఉండేవారు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యూరోపియన్ నాయకులకు కొత్త సమస్యలు వచ్చి పడ్డాయి. అవి, ఆయనను ఎట్లాగయినా సరే సైనికంగా తమతోపాటు ఉక్రెయిన్ పక్షాన నిలపాలనే యుక్తులు. కాని అవి కూడా ఫలించడం లేదు. అనగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి, యూరప్‌కు విక్రమార్కుడి బేతాళ శవం విషయమై డబుల్ వైఫల్యాలన్నమాట.అటువంటిదే ఈ నెల 1920 తేదీలలో మరొకసారి జరిగింది. అట్లా జరగటం ఇది ఎన్నవసారంటే ఎవరైనా లెక్కిస్తూన్నారో లేదో తెలియదు గాని, ఆ లెక్క మన వద్ద మాత్రం లేదు. ఇంతకూ ఈసారి జరిగిందేమిటో చెప్పుకుందాము. ఉక్రెయిన్ యుద్ధాన్ని తాను పదవిని స్వీకరించిన 24 గంటలలో ముగిసేట్లు చేయగలనని ట్రంప్ తన ప్రచార సమయంలో ప్రకటించటం తెలిసిందే. ఆ మాటను మరీ అక్షరాల కాకున్నా త్వరగా ముగింపజేయటం అనే అర్థంలో తీసుకోవాలి. ఆ గడువులోగా తను ఆ పని చేయలేకపోయినా అందుకోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నమాట నిజం. ఆయన విధానాలను ఇతరత్రా తీవ్రంగా విమర్శిస్తున్నవారు కూడా తను యుద్ధ పిపాసి కాదని, ఉక్రెయిన యుద్ధం ముగియాలన్నది తన కోరిక అని, అందుకు ప్రశంసించాలనే అంటున్నారు.ఆ మేరకు గత రెండు వారాలలో జరిగిందేమిటన్నది చూస్తే, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీలను ట్రంప్ చర్చలకు ఒప్పించారు. రాజీలో ఉక్రెయిన్ వైపు నుంచి కొన్ని జరగాలని ట్రంప్ మొదటి నుంచి సూచిస్తున్న వాటిని ఈసారి కూడా ప్రకటించారు. అవి, రష్యా ఆక్రమణలోగల క్రిమియాను, దోన్‌బాస్‌లోని ప్రాంతాలను వారి కి వదలివేయటం, ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వం ఇవ్వకపోవటం. ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా గత మూడేళ్ల యుద్ధంలో మొదటిసారిగా రెండు దేశాల ప్రతినిధుల మధ్య ముఖాముఖి చర్చలు ఈనెల 9న టర్కీ నగరం ఇస్తాంబుల్‌లో జరిగాయి. వాస్తవానికి యుద్ధం ఆరంభమైన తొలి రోజులలోనే కొన్ని చర్చలు జరిగి నా అపుడు కుదిరిన రాజీనుంచి ఉక్రెయిన్ ఉపసంహరించుకున్నందున వాటికి విలువ లేకుండా పోయింది. ఇస్తాంబుల్ చర్చల విషయానికి వస్తే, ఒక్క సమావేశంలోనే తుది పరిష్కారం రాగలదని ఎవరూ ఆశించలేరు. కాని, ఒక ఆరంభమంటూ జరిగితే క్రమంగా ముందుకుపోవచ్చు. ఆ విధంగా ఇస్తాంబుల్‌లో ఇరువురూ వెయ్యేసి మంది యుద్ధ ఖైదీలను మార్చుకునేందుకు అంగీకరించారు. చర్చలు ముందుకు సాగేందుకు రష్యా తన ప్రతిపాదనలు ముందుపెట్టింది.సమస్య అక్కడ మొదలైంది. ఉక్రెయిన్ కూడా తన ప్రతిపాదనలు చేసి తర్వాత మళ్లీ కూర్చోవచ్చు. చర్చలు ఎపుడైనా అట్లాగే సాగుతుంటాయి. కాని ఉక్రెయిన్ ఆ పని చేయక, వెంటనే 30 రోజుల పాటు బేషరతుగా యుద్ధ విరమణ జరిగితేనే తాము ముందుకు పోగలమన్నది. ఈ మాట గత నెల రోజులుగా అంటున్నా రష్యా అంగీకరించలేదు. ఆ 30 రోజులను ఉపయోగించుకుని సైన్యాలను, ఆయుధాలను మరింతగా నియోగించటం ఉక్రెయిన్ ఎత్తుగడ అని, అటువంటిది చేయబోమన్న హామీ లభించి, ఆ విషయమై తటస్థుల పర్యవేక్షణ ఉంటే మాత్రమే అంగీకరించగలమని రష్యా స్పష్టం చేసింది. ఇక్కడ గుర్తించవలసింది ఒకటున్నది. ఒకవేళ ఇందులో ఉక్రెయిన్ ప్రమేయం మాత్రమే ఉంటే ఒక విధంగా ఉండేది. కాని ఈ వ్యవహారం పొడవునా జెలెన్‌స్కీని వెనుక ఉండి నడుపుతున్న యూరోపియన్ యూనియన్ నాయకులు అందుకు సరిపడనివ్వలేదు. దానితో ఇస్తాంబుల్ చర్చలు అంతటితో నిలిచి పోయాయి.ఆ వెంటనే యూరోపియన్ నాయకులు తమ అజెండాను ముందుకు తెచ్చారు. అది, రష్యా కాల్పుల విరమణకు అంగీకరించటం లేదనే వాదన చేస్తూ ట్రంప్‌ను తమవైపు తిప్పుకోవ టం. ఆయన గతంలోనే సమస్యకు రాజీ జరగాలంటూ ఉక్రెయిన్‌కు సహాయం ఆపివేయటం, రష్యా వాదనలు సమంజసమైనవని అభిప్రాయపడటం జరిగినప్పటి నుంచీ యూరప్, జెలెన్‌స్కీలు వ్యూహం సరిగా ఇదే. ట్రంప్‌ను ముగ్గులోకి లాగటం. వారికి శాంతియుతమైన పరిష్కారం ఎప్పుడూ ఇష్టం లేదు. ట్రంప్ రాకకు ముందు కూడా. ఇపుడాయన రాజీ ధోరణి చూపుతుండగా అటువంటిది జరగరాదని, తనన్ను మాజీ అధ్యక్షుడు బైడెన్ కాలంలోవలే ఉక్రెయిన్‌కు అనుకూలం గా రంగంలోకి తీసుకు రావాలని, రష్యాను ఓడించి తీరాలన్నది వారి పట్టుదల. ట్రంప్ కన్న ముందు బైడెన్ ఆ విధంగానే చేసినా రష్యాను ఓడించలేక పోయామని, ఉక్రెయిన్ భూభాగాలను రష్యా 20 శాతం వరకు ఆక్రమించుకున్నదని, యుద్ధం వల్ల ఉక్రెయిన్‌కు తీవ్రనష్టాలు జరుగుతున్నాయని, రష్యా పై అందరూ కలిసి దాదాపు 22,000 ఆంక్షలను విధించినా ప్రయోజనం లేకపోయిందని తెలిసి కూడా తమ ప్రయత్నాలు మానటంలేదు.మరొక వైపు స్వయంగా తమ ఆర్థిక, సైనిక శక్తులు బలహీనపడుతూ ప్రజాభిప్రాయం క్రమంగా వ్యతిరేకమవుతున్నా తమ ధోరణి మారటం లేదు.ఈ స్థితిలో అమెరికా కొత్త అధ్యక్షుని వైఖరి యూరోపియన్ నాయకులకు, వారికి బందీ అయిపోయిన జెలెన్‌స్కీకి పెద్ద సంకటంగా మారింది. అమెరికా తమ వెంట ఉన్నపుడే ఏమీ చేయలేనివారు తన అండలేనట్లయితే? అందువల్లనే ట్రంప్ గెలిచే సూచనలు ప్రచార సమయంలో కనిపించినప్పటి నుండి మొదలు కొని ఈ రోజు వరకు కూడా రక రకాలు ఉపాయాలతో ఆయన మనసు మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. జెలెన్‌స్కీని రెచ్చగొట్టటం, ట్రంప్ వద్ద పుతిన్ వ్యతిరేక ప్రచారాలు, అమెరికా తోడ్పాటు లేకున్నా తాము ఎంతకాలమైనా సరే ఉక్రెయిన్‌కు మద్దతు నివ్వగలమనటం, తమ రక్షణ బడ్జెట్లు పెంచటం వంటివన్నీ అందులో భాగమే. ఇస్తాంబుల్ చర్చలు ప్రతిష్ఠంభనకు గురయ్యాయి గాని, వాస్తవానికి యూరోపియన్ నాయకులు అందుకు సన్నాహాలు అంతకు ముందు రోజులలోనే ఆరంభించారు. నెల రోజులపాటు బేషరతు సంపూర్ణ కాల్పుల విరమణ అనే మాట అందులో భాగమే.వారు చెప్పే దాని ప్రకారం తమ ప్రతిపాదనను రష్యా ప్రతి విషయంలో యథాతథంగా అంగీకరిస్తేనే శాంతికి సిద్ధపడినట్లు లెక్క. రష్యా తన పరిస్థితుల ప్రకారం ఎటువంటి షరతులు విధించరాదు. ఉక్రెయిన్ మాత్రం ఏ షరతులకూ ఒప్పుకోదు. వారు ఒప్పుకోనివ్వరు. చివరకు 30 రోజుల విరమణ మాట ట్రంప్‌తో కూడా అనిపించారు. ఆ వెనుక ఆయన ఇద్దరు అధ్యక్షులతో సుదీర్ఘంగా ఫోన్‌లో మాట్లాడి, ఇక చర్చలు మొదలవుతాయన్నారు. తీరా ఇస్తాంబుల్‌లో కూర్చునే సరికి యూరోపియన్ల వ్యూహం ముందుకు వచ్చింది. ఇందులోని ఉపాయం ఏమంటే, 30 రోజుల బేషరతుకు పుతిన్ కాదన్నట్లయితే, దానిని ఒక కారణంగా చూపుతూ, ఇక ట్రంప్‌ను తమ వైపు తిప్పుకోవటం.

# విపక్షరాష్ట్రాల్లో ఇడి దూకుడు



న్యూఢిల్లీ,సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)పై మరోసారి సుప్రీం కోర్టు ఆగ్రహించడం తాజాగా చర్చనీయాంశమైంది. గత ఏడాది మే నెలలో ఇడి దర్యాప్తు తీరుపై ఎన్నో ఫిర్యాదులు రావడంతో సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించింది. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని హెచ్చరించింది. అయినాసరే ఇడి వ్యవహారంలో మార్పు రాలేదన్న విమర్శలు వస్తున్నాయి. చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందని గత కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ. 1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈ ఏడాది మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇడి సోదాలు జరిపింది. ఇటీవల మళ్లీ మేనెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలపై రాష్ట్రపోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిం ది.రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇడి సోదాలు చేస్తోందని, టాస్మాక్ అధికారులను హింసిస్తోందని తమిళనాడు ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో తాజాగా సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇడి తీరును తప్పపట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఆగ్రహించింది. కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థల్లో కూడా బుధవారం (మే 21) ఇడి సోదాలు చేపట్టడం కలకలం రేపుతోంది. ఈ విద్యాసంస్థలు గత కొన్నేళ్లుగా పేరుపొందినవే. కర్ణాటక ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతుండడంతో బిజెపి కన్నెర్రనౌతోందని అందుకే దర్యాప్తు సంస్థలతో భయపెడుతోందని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తోందని కర్ణాటక కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది.కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హోం మంత్రి విద్యాసంస్థలకు, రన్యారావుకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు ఇడి అనుమానిస్తోంది. ఈ దాడులు వెనుక కేంద్రంలోని అధికార బిజెపి ప్రేరణ ఉందని కర్ణాటక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది రూ. 2000 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో అప్పటి చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్‌ను ఇరికించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రయత్నిస్తోందని, దీనికోసం తమ రాష్ట్రంలో భయానక పరిస్థితి కల్పిస్తోందంటూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలో భాగంగా అవతలివారిని బెదిరించి భయపెట్టడం మంచిది కాదని సుప్రీం కోర్టు ఇడిని మందలించింది. మనీలాండరింగ్ చట్టం లోని కొన్ని నిబంధన లను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని కూడా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చింది.ఆనాడు చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం సాగడం రాజకీయంగా అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడా నికే అన్న అపవాదు కూడా వచ్చింది. కర్ణాటకలో వాల్మీకి ఎస్‌టి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుక్కునేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేరును తెరపైకి తీసుకురాడానికి కూడా ఇడి పావులు కదిపినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈమేరకు ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ కల్లేష్ బి ఫిర్యాదు చేయడంతో ఇడి అధికారులు ఇద్దరిపై కర్ణాటకలో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. అయితే కర్ణాటక హైకోర్టు దీనిపై స్టే విధించడంతో ఈ వ్యవహారానికి బ్రేకు పడింది. నగదు అక్రమ చలామణీ జరిగిందని ఇడి పెడుతున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువే అని సుప్రీం కోర్టు కూడా గతంలో వ్యాఖ్యానించిం ది.పక్కాగా సాక్షాధారాలు సేకరించడంలో ఇడి వైఫల్యాన్ని సుప్రీం ఎత్తి చూపింది. 2014 2024 మధ్య కాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని కేంద్ర హోంశాఖ గత ఏడాది వెల్లడించిన సంగతి ఈ సందర్భంగా ప్రస్తావించ వలసి ఉంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌పై సోదాలు కూడా దూకుడుగా హద్దులు దాటుతుండడమే అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఇడి విశ్వసనీయతకు తీరని కళంకం. టాస్మాక్‌పై జరుగుతున్న మనీ లాండరింగ్ దర్యాప్తుపై సుప్రీం స్టే విధించడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బిజెపి కుట్రల్లో ఇదో భాగంగా తమిళనాడు ప్రభుత్వం విమర్శిస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులు విచక్షణా రహితంగా సాగుతున్నాయన్న అపవాదు చాలా కాలంగా వినిపిస్తోంది.కేంద్రం కనుసన్నల్లోనే ఇవి పనిచేస్తున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న విపక్ష పాలిత రాష్ట్రాల పైనే ఈ దాడులు టార్గెట్ చేసుకుంటున్నాయి. ఆయా వర్గాల ఆస్తులు జప్తు అవుతన్నాయి. ఇడి జప్తు చేసిన ఆస్తుల పరిస్థితి పరిశీలిస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 200405 నుంచి 201314 వరకు కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో 95% ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే.

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒంగోలు,ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

హైదరాబాద్,రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు. అదివి బిడ్డల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

# ధాన్యం రైతుల దైన్యం..

హైదరాబాద్,జిల్లాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి రోజులు, వారాల తరబడిగా పడిగాపులుగాస్తున్నా హమాలీలు లేక తూకం వేయడం లేదు. కొన్నిచోట్ల తూకం వేసినా లారీలు రాక వడ్లు రైస్ మిల్లులకు తరలించలేకపోతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదాలాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లతో పాటు మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి మొలకలు వస్తున్నాయి. పలుచోట్ల రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదకు కొట్టుకుపోయి రైతులకు నష్టం వాటిల్లుతోంది. యాసంగిలో రైతుల నుంచి మొత్తం ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కాగా అనేక చోట్ల ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోంది. వరిసాగు చేసిన రైతులందరూ హార్వెస్టర్లతో పంట కోసి వడ్లను కేంద్రాల వద్దకు తీసుకువస్తున్నారు. కానీ హమాలీల కొరత వల్ల వడ్లు తూకం వేయలేక పోతున్నారు. స్థానిక కూలీలు ముందుకు రాకపోతుండగా బీహార్ కూలీలు వస్తేగాని వడ్లు కాంటా పెట్టలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు సరిపడినన్ని లారీలు రాకపోవడంతో కాంటా పెట్టిన వడ్ల సంచులను రైస్ మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. ఈ క్రమంలో తరచు వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాలు జలమయమవుతున్నాయి. వడ్లు తడిసి ముద్దవుతున్నాయి. కాంటాపెట్టి బస్తాల్లో నింపి రైస్? మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు నానిపోతున్నాయి. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వడ్లు ఎండక మొలకలు వచ్చాయి. బుధవారం కురిసిన వర్షానికి పలు ప్రాంతఆల్లో రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదలో కొట్టుకుపోయాయి. ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. కేంద్రాల నిర్వాహకు లు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి చాలా రోజులవుతున్నా కాంటా పెట్టడం లేదని, అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతన్నను అతలాకుతలం చేసింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం దంచికొట్టింది. ఫలితంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ఆరబెట్టిన, బస్తాల్లో నింపిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు కుంటాల, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బేల మండల కేంద్రంలోని మార్కెట్? యార్డులో ఉన్న జొన్నలు తడిసిపోయాయి. దండేపల్లి మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో కళ్లాల్లో ఉన్న వరి కుప్పల్లోకి నీరు చేరింది.

ధర్మఘంట
తెలుగు దినపత్రిక



# ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ రెడ్డి సర్కార్




హైదరాబాద్,ఆదాయం లేక, కేంద్రం నుంచి గ్రాంట్స్ సరిగా రాక పోవడంతో ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ సర్కారు ఉన్నట్లు అర్థం అవుతున్నదని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్స్ విడుదల చేసే విషయంలో రాజకీయ ఉద్దేశాలతో చూడడం సరికాదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. తెలంగాణలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధంలో ఉన్నది నిజమేనా? అంటే అవుననే అంటున్నాయి కాగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఆదాయం ఖర్చుల వివరాలు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ స్టేట్ అకౌంట్స్ రిపోర్ట్‌ను కాగ్ తన వెబ్ సైట్‌లో పొందుపరిచింది. ఇందులో మార్చి నెలలో వచ్చిన ఆదాయం, ఖర్చులతో పాటు ఏడాదిపాటు వచ్చిన ఆదాయం, ఖర్చుల వివరాలను అందులో పేర్కొన్నది. ఆ వివరాలను పరిశీలిస్తే.. రేవంత్ సర్కారు పెను ఆర్థిక దిగ్బంధంలో ఉన్నదనే అభిప్రాయం బలపడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన అంచనాలకూ, వచ్చిన ఆదాయానికీ ఆస్మాన్ జమీన్ ఫరక్ ఉంది. వివిధ పన్నుల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.1,64,397.64 కోట్ల ఆదాయం వస్తుందనుకుంటే.. రూ.1,36,283.47 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇందులోనూ కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన పన్నుల్లో వాటాతో పాటు కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా కలిసే ఉండటం గమనార్హం. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం దారుణంగా పడిపోయింది. ఇది స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయంపై గణనీయంగా ప్రభావం చూపింది. రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.18,228.82 కోట్లు వస్తుందని భావిస్తే.. వచ్చింది రూ.8,473 కోట్లే. అంటే 46.48 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. 2023-2024 సంవత్సరంలో 77.27 శాతం ఆదాయం రాగా, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం అంతంత మాత్రమే. లిక్కర్ ఆదాయం రూ. 25 వేల కోట్లు వస్తుందనుకుంటే వచ్చింది రూ.18 వేల కోట్లే. నాన్ ట్యాక్స్ రెవెన్యూ (భూముల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కూడా రూ.12 వేల కోట్ల వరకూ తగ్గింది. ఎక్కడా ప్రభుత్వ భూములు అమ్మే పరిస్థితి కూడా రేవంత్ సర్కారుకు రావడం లేదు. గత ప్రభుత్వంలో అమ్మిన భూముల బకాయిలే వసూలు అవుతున్నట్లు కనిపిస్తున్నది.

### గ్రాంట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నకేంద్రం

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మింగుడు పడటం లేదన్నట్టు పరిస్థితి కనిపిస్తున్నది. దేశంలో కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీయాలన్న నిర్ణయంతో ఉన్న ప్రధాని మోదీ.. తెలంగాణ సర్కారును ఆర్థికపరంగా ఇబ్బందికి గురి చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వివిధ పథకాల ద్వారా రాష్ట్రానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కంట్రిబ్యూషన్స్ రూ.21,636 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.7,913 కోట్లు మాత్రమే కేంద్రం ఇచ్చింది. రేవంత్ సర్కారు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో ఇదీ ఒక కారణంగా మారిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

### అప్పుల కోసం తిప్పలు

రాష్ట్ర సర్కారు రోజువారీ చిల్లర ఖర్చులకు కూడా అప్పుల కోసం చూస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి చూస్తే ఎక్కడా అప్పు పుట్టడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చేతులెత్తేసిన విషయం తెలిసిందే. గతేడాది బడ్జెట్ అప్పు రూ.48,322 కోట్లు చేశారు. బడ్జెటేతర అప్పులు ఎంత ఉన్నాయనే వివరాలు కాగ్ వెబ్‌సైట్‌లో వెల్లడించలేదు. బడ్జెట్ ఆమోదం పొందిన అప్పులతో కలిపి రాష్ట్రానికి రూ. 2,74,057 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తే వాస్తవంగా వచ్చిన ఆదాయం అప్పులతో కలిపి రూ.217,651 కోట్లు మాత్రమే. 2023-24 వార్షిక ఆదాయం కన్నా 2024-25 వార్షిక ఆదాయం 5 శాతం తగ్గింది.

### తెచ్చిన అప్పులు మిత్తీ చెల్లింపులకేనా!

రాష్ట్రం అప్పుల కుప్పగా మారడంతో తెచ్చిన అప్పుల్లో సగానికి పైగా వడ్డీలు చెల్లించడానికే సరిపోతున్నట్టు కాగ్ రిపోర్ట్ ద్వారా తెలుస్తున్నది. మార్చి 31 నాటికి ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 2023 డిసెంబర్ నాటి వరకు తెచ్చిన అప్పులకు వడ్డీల కింద రూ. 26,688 కోట్లు రేవంత్ సర్కార్ చెల్లించింది. బడ్జెట్‌లో వడ్డీల కింద రూ.17,729 కోట్లు చెల్లించాలని పెట్టినా అధిక వడ్డీల భారం కారణంగా రూ. 26 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చి ఉంటుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. ఇది గత ఏడాది కంటే 46 శాతం అదనపు చెల్లింపులని కాగ్ రిపోర్ట్ స్పష్టం చేస్తున్నది. తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులే ఎక్కువ కావడంతో అసలు చెల్లింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ముగిసిన ఏడాదిలో తెచ్చిన అప్పుల్లో అసలు కింద రూ.19,626 కోట్లు చెల్లించాలని రేవంత్ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నా.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాస్తవంగా చెల్లించింది రూ.4855 కోట్లు మాత్రమే. ఆదాయం లేక, కేంద్రం నుంచి గ్రాంట్స్ సరిగా రాక పోవడంతో ఆర్థిక దిగ్బంధంలో రేవంత్ సర్కారు ఉన్నట్లు అర్థం అవుతున్నదని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్స్ విడుదల చేసే విషయంలో రాజకీయ ఉద్దేశాలతో చూడడం సరికాదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని, కానీ పరిపాలన సమయంలో కాదని వ్యాఖ్యానిస్తున్నారు. మోదీ సర్కారు తెలంగాణకు ఇతోధికంగా గ్రాంట్స్ విడుదల చేయాలని, పన్నుల్లో వాటా కూడా పెంచాలని కోరుతున్నారు.

# లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

అమరావతి,ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్విని యోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పోరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు- దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్ లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మునిగిపోతున్న నావ..వైకాపా

భీమవరం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు- కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు.. మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో డ్రైన్ తవ్వక పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వెల్లడిస్తూ.. గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు..

# సంకేతమదేనా?

కడప:తెలుగుదేశంపార్టీ ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు కడపలో నిర్వహించనున్న పార్టీ పండుగ మహానాడులో తెలంగాణ పార్టీ నేతలకు సముచిత స్థానం ఇచ్చింది. మహానాడు కోసం వేసిన 19 కమిటీలలోనూ తెలంగాణ తెలుగుదేశం నేతలకు స్థానం కల్పించింది. అంతే కాకుండా తెలంగాణ అంశాలపై కూడా ఈ మహానాడులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చే విషయంలో పార్టీ అధినేత చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించినట్లు చెబుతున్నారు. తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని, తీసుకొస్తానని చంద్రబాబు ఇప్పటికే పలు సార్లు బహిరంగంగా ప్రకటించారు. రాష్ట్రంలో పార్టీ క్యాడర్ చాలా బలంగా ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహించే నాయకులకే కొరత ఉందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మహానాడులో తెలంగాణలో పార్టీ పటిష్టతపై కూడా చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. అందులో భాగంగానే మహానాడు కమిటీల్లో తెలంగాణ పార్టీ నేతలకు చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారంటున్నారు. మహానాడు ఆహ్వాన కమిటీలో తెలంగాణ మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు, తీర్మానాల కమిటీలో నన్నూరి నర్సిరెడ్డి, చిలువేరు కాశీనాథ్, సామ భూపాల్ రెడ్డికి స్థానం కల్పించారు. అలాగే వసతుల కమిటీలో పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, సనగాల సాంబశివరావు, షేక్ అరిఫ్ లకు, మహానాడు వేదిక కమిటీలో నందమూరి సుహాసిని, నన్నూరి నర్సిరెడ్డికి అవకాశమిచ్చారు. భోజనాల కమిటీలో కూరపాటి వెంకటేశ్వర్లు, బండి పుల్లయ్య, అజ్మీరా రాజునాయక్, జనగాం నర్సింగరావు సభ్యులుగా ఉన్నారు. సోషల్ మీడియా కమిటీలో తెలంగాణ తెలుగుదేశం నేతలు తిరునగిరి జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, ప్రకాష్ రెడ్డి, ఆర్థిక వనరుల కమిటీలో గడ్డి పద్మావతి, నెల్లూరి దుర్గాప్రసాద్ కు చోటుకల్పించారు. వీళ్ళే కాకుండా ఇంకా అనేక కమిటీల్లో తెలంగాణ నేతలకు చంద్రబాబు అవకాశాలు కల్పించారు. అవకాశాలు కల్పించటమే కాకుండా తెలంగాణలో పార్టీ బలోపేతానికి మహానాడులో తీర్మానాలు కూడా చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లోను సభ్యత్వ నమోదు కార్యక్రమం నిరాఘాటంగా జరుగుతునే ఉంది. పార్టీవర్గాల సమాచారం ప్రకారం తెలంగాణ తెలుగుదేశం పార్టీకి దాదాపు 4 లక్షల సభ్యత్వాలున్నాయి. కడపలో మహానాడు తర్వాత ఇక జాప్యం లేకుండా తెలంగాణలో పార్టీ పటిష్ఠతకు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు గట్టిగా నిర్ణయించుకున్నారంటున్నారు. తెలంగాణలో ఎంపికచేసిన నియోజకవర్గాల్లో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీకి గట్టి పట్టు ఉన్న రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఎంపిక చేసిన నియోజకవర్గాలలో ఈ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిం చాలని చంద్రబాబు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారని తెలుగుతమ్ముళ్లు చెబుతున్నారు.

# నేనూ ఈడి బాధితుడినే

ముంబయి,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి బాధితుల్లో తానూ ఉన్నానని శివసేన ఎంపి సంజయ్ రౌత్ అన్నారు. బిజెపి మరియు ప్రధాని మోడీల ఆయుధమని రౌత్ వ్యాఖ్యానించారు. తన నివాసంపై కూడా ఈడి దాడులు నిర్వహించిందని, తాను ఈడి బాధితుడినని అన్నారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్ఎంఎసి)పై మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడి దర్యాప్తును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కేంద్ర ఏజన్సీ అన్ని పరిధులను దాటుతోందని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై శుక్రవారం సంజరురౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం పేర్కొన్నట్లు ఈడి అన్ని హద్దులను దాటుతోంది. నేను కూడా ఈడి బాధితుడినే. నాలాంటి వారు చాలామంది ఉన్నారు. ఈడి అనేది బిజెపి, ప్రధాని, అమిత్‌షాల ఆయుధం. ఈడి ఉన్నంత కాలం మోడీ-షాల ద్వయం, బిజెపి ఉంటాయి' అని అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్‌ని రాహుల్ గాంధీ ప్రశ్నించడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలో తప్పు లేదని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. రాహుల్ మాత్రమే కాదు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు.

# ఐటీఐల పురోగతితో నైపుణ్యాభివృద్ధి

న్యూఢిల్లీ,ఇండియాలో వృత్తి విద్య అంటే తొలుత పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లే గుర్తొస్తాయి. కాలక్రమంలో అవి తమ ప్రభను కోల్పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఐటీఐ విద్యకు కొత్త జవం అందించేందుకు రూ.60 వేల కోట్లతో కేంద్రం ఇటీవల కొత్త పథకం ప్రారంభించింది.ఇండియాలో వృత్తి విద్య అంటే తొలుత పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లే గుర్తొస్తాయి. కాలక్రమంలో అవి తమ ప్రభను కోల్పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఐటీఐ విద్యకు కొత్త జవం అందించేందుకు రూ.60 వేల కోట్లతో కేంద్రం ఇటీవల కొత్త పథకం ప్రారంభించింది.వచ్చే నాలుగైదేళ్లలో ఉపాధి రంగ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని వెయ్యి పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐటీఐలను) సంస్కరించడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. నైపుణ్య వృద్ధికి అయిదు ఉత్కృష్ట నైపుణ్య కేంద్రాలను స్థాపించాలని నిర్ణయించింది. అందుకోసం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. ఈ పెట్టుబడి మానవ వనరుల అభివృద్ధిలో గొప్ప సత్ఫరిణామాలు తెచ్చే అవకాశం ఉంది. కేంద్రం కొత్త పథకం ఐటీఐల ఆధునికీకరణకు తోడ్పడుతుంది. పాఠ్యాంశాలను, శిక్షణలో వాడే యంత్రాలను నవీకరించేందుకు అక్కరకొస్తుంది. పరిశ్రమలతో పొత్తును బలోపేతం చేస్తుంది. వృత్తి విద్యను పారిశ్రామిక అవసరాలతో అనుసంధానించడం ఇటు విద్యార్థులకు, అటు పారిశ్రామికవేత్తలకూ ఉపయుక్తమవుతుంది. భువనేశ్వర్, చెన్నై, హైదరాబాద్, కాన్పూర్, లూధియానాలలో అయిదు జాతీయ స్థాయి ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటవుతాయి. అవి ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనం, ఆటోమోటివ్ తయారీ వంటి రంగాల్లో అధునాతన నైపుణ్యాలపై దృష్టి సారిస్తాయి. ఇవన్నీ భారతదేశ దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణమైన నిర్ణయాలే. ఈ పథకానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు సమకూరుస్తాయి. పరిశ్రమల నుంచీ సహకారం లభిస్తుంది. ముఖ్యంగా కేంద్రం వాటాలో సగం ఆసియా అభివృద్ధి బ్యాంకు, ప్రపంచ బ్యాంకుల నుంచి వస్తుంది. భారతదేశ నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాల పట్ల ఆ సంస్థల విశ్వాసాన్ని ఇది తెలియజేస్తోంది.

### శ్రామిక శక్తి సృష్టి

ఆర్థిక వ్యవస్థ గమనంలో ఒక కీలకమైన దశలో ఈ భారీ పెట్టుబడి వస్తోందని గుర్తించాలి. ఒకప్పుడు వేగవంతమైన ఆర్థిక పురోగమనానికి సాఫ్ట్‌వేర్, ఐటీ సేవల రంగం తప్ప వేరే మార్గమే లేదనే పరిస్థితి ఉండేది. ఇటీవలి కాలంలో ఆ రంగంలో కొంత అస్థిరత కనిపిస్తోంది. బడా టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కొత్త నియామకాలు మందగించాయి. మరోవైపు ఏఐతో ఎన్నో ఉద్యోగాలు మాయమవుతాయనే భయం నానాటికి పెరుగుతోంది. టెక్ రంగంలో ఈ పరిణామాల నేపథ్యంలో వృత్తి శిక్షణ ఒక ముఖ్యమైన మార్గాంతరంగా ముందుకొస్తోంది. వెల్డింగ్, ప్రెసిషన్ మెషినరీ, ఎలక్ట్రిక్ వెహికల్ రిపేర్, సోలార్ ఇన్‌స్టాలేషన్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో వృత్తి శిక్షణకు, నిపుణులకు భారీ గిరాకీ ఉంది. బలమైన వృత్తి శిక్షణ వ్యవస్థలు సమతుల



ఆర్థిక వృద్ధికి ఎంతో కీలకమని చాలా కాలంగా జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాలు నిరూపిస్తున్నాయి. భారతదేశ విద్యారంగం చరిత్రాత్మకంగా పారిశ్రామిక ప్రపంచానికి అవసరమయ్యే నైపుణ్యాల కన్నా పట్టాలకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. ఆ పట్టాలకు పరిశ్రమ అవసరాలకు మధ్య పొంతన లేక ఎంతోమంది ఉపాధి వేటలో వెనకబడుతున్నారు. కేంద్రం కొత్త పథకంతో ఐటీఐల దశ, దిశ మారే అవకాశం ఉంది. అయిదేళ్లలో 20 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వడం, యాభై వేల మంది బోధకులను తయారు చేయడం కేంద్రం లక్ష్యాలు. అవి సాకారం అయితే, ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా పోటీపడగల అధునాతన శ్రామిక శక్తిని సృష్టించడం సాధ్యమవుతుంది.

### మేలిమి నిర్ణయం

భారత జనాభాలో సుమారు 50శాతం ముప్పై ఏళ్ల లోపువారే. అభివృద్ధి చెందిన దేశాలెన్నింటిలోనో ప్రస్తుతం కార్మికుల కొరత వేధిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆధునిక ప్రమాణాలకు తగ్గట్టుగా ఐటీఐలలో శిక్షణ పొందిన భారతీయ యువత, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కీలక నైపుణ్య అవసరాలను తీర్చగలుగుతుంది. ఇది పూర్తిస్థాయిలో సాకారం కావాలంటే ప్రజల ఆలోచనా ధోరణిలోనూ మార్పు రావాలి. చాలా కాలంగా ఐటీఐ చదువుల పట్ల సమాజంలో ఒక చిన్నచూపు నెలకొంది. ఇది సరి కాదు. ఉద్యోగం ఇవ్వలేని ఇంజినీరింగ్ పట్టాకన్నా, గౌరవమైన ఉపాధిని అందించగల వృత్తివిద్య మేలన్న అవగాహన సంఘంలో బలపడాలి. ఐటీఐల కోసం అరవై వేల కోట్ల రూపాయల పెట్టుబడి అంటే, భారతదేశ అభివృద్ధి ప్రాధాన్యతల పరంగా గొప్ప నిర్ణయమే. విశ్వవిద్యాలయ పాఠ్యాంశాల కంటే పరిశ్రమలు వేగంగా పరిణామం చెందుతున్న నేటి ప్రపంచంలో, అధునాతన వృత్తివిద్య ప్రపంచ విపణికి కావాల్సిన కార్మికులను అందిస్తుంది. ఈ సాహసోపేతమైన అడుగు... నైపుణ్యాలకు పెద్దపీట వేస్తూ భారతదేశ అభివృద్ధికి బాటలు పరుస్తుంది.

# ధైర్యంగా పనిచేయండి..మీ వెంటే నేను ఉంటానన్న పరిటాల శ్రీరామ్

అనంతపురం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజవర్గం మినీ మహానాడులో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చెయ్యే ఆయుధం అవుతుందన్నారు.. సమయం మించి పోలేదు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పించిందన్న ఆయన.. కానీ, నాలో ఉన్న ఒరిజనల్ అలానే ఉందన్నారు.. పొద్దు మునగాలంటేనే సమయం పడుతుంది.. ఎందుకు మీరు డీలా పడిపోతున్నారు..? అని ప్రశ్నించారు.. మీరు తప్పి చేసినా, ఒప్పు చేసినా మీ వెంటే ఉంటాను.. నా వెంట నడిచిన వచ్చిన వారినెవర్నీ మర్చిపోలేదు అంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.. ఎవర్ని చూసో భయపడాల్సిన పని లేదు.. గ్రామాల్లో ధైర్యంగా పనిచేయండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. టీడీపీ సీనియర్ నేత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.. కాగా, గత ఎన్నికల్లో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని బావించారు పరిటాల శ్రీరామ్.. ఆ నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేశారు.. అయితే, కూటమి పొత్తుల్లో భాగంగా.. ఈ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు చంద్రబాబు నాయుడు.. దీంతో, ఆ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ- చేసిన సత్యకుమార్ యాదవ్.. విజయం సాధించారు.. ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి కూడా

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

హైదరాబాద్, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు-అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

హైదరాబాద్,ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# అరెస్ట్ నువ్వా నేనా?

హైదరాబాద్, 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అప్పటి నుంచీ అటాకింగ్ పాలిటిక్సే చేశారు గులాబీ బాస్. ఉద్యమాలు, సమ్మెలు, మానవహారాలు, రాజీనామాలు, ఉప ఎన్నికలతో ధూంధాం చేశారు. ప్రత్యేక రాష్ట్రంతో పవర్‌లోకి వచ్చాక కూడా ప్రతిపక్షాలపై అదే దూకుడు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగేసుకున్నారు. అక్రమ అరెస్టులతో అరాచకంగా పాలించారు. ధర్నా చౌక్ ఎత్తేశారు. ఉద్యమకారులను అణగదొక్కారు. పదేళ్లు బంగారు తెలంగాణ భ్రమ కల్పించారని అంటారు. కట్ చేస్తే


### భయపడుతున్నారా?

ఫస్ట్ టైమ్ కేసీఆర్‌లో.. టన్నుల్లో భయం కనిపిస్తోందని అంటున్నారు. కాళేశ్వరం ఉచ్చు ఆయన మెడకు గట్టిగానే బిగుస్తోంది. తమ ముందు హాజరుకావాలంటూ కమిషన్ నోటీసులు ఇవ్వడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలుస్తోంది. కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు సైతం హడలిపోతున్నారట. అందుకే, మామా అల్లుల్లు వరుసబెట్టి మీటింగులు పెట్టుకుంటున్నారు. గంటల తరబడి వ్యూహాలు రచిస్తున్నారు. కాళేశ్వరం ఊబిలోంచి ఎలా బయటపడాలా అని మెదళ్లకు పదును పెడుతున్నారు. తెలంగాణ చాణక్యుడిగా పేరు గాంచిన కేసీఆర్‌లో ఇంతటి ఉలిక్కిపాటు ఇంతకు ముందెప్పుడూ చూడలేదని చెబుతున్నారు. ట్రబుల్ షూటర్‌గా ఇమేజ్ ఉన్న హరీశ్‌రావు గతంలో ఎప్పుడూ ఇంతగా హైరానా పడలేదని అంటున్నారు. ఆ ఇద్దరు మేధావులు.. కాళేశ్వరం కమిషన్ ముందు ఏం చెప్పాలి? ఎలా గండం నుంచి గట్టెక్కాలి? అంటూ తెగ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

### ఈటల ఇరికిస్తారా?

మరోసారి ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో హరీశ్‌రావు ప్రత్యక్షమయ్యారు. మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. మే 20న ఇలానే ఫాంహౌజ్‌కు వెళ్లి కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అంటే, రెండు రోజుల గ్యాప్‌లో వాళ్లిద్దరూ అలా గంటల తరబడి చర్చలు జరిపారంటే.. ఎంతలా భయపడుతున్నారో తెలుస్తోందని అంటున్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపైనే ఇద్దరు నేతలు చర్చిస్తున్నట్టు సమాచారం. కేటీఆర్ సైతం వారి చర్చల్లో పార్టిసిపేట్ చేశారు. ముగ్గురు కలిసి కాళేశ్వరం స్కాం నుంచి బయటపడే వ్యూహాలు రచిస్తున్నారని తెలుస్తోంది. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు సైతం కమిషన్ నోటీసులు ఇవ్వడంతో.. ఆయనేమైనా మనల్ని ఇరికిస్తారా? అనే అనుమానమూ వారిలో వ్యక్తం అవుతోందని అంటున్నారు. కేసీఆర్, హరీశ్‌రావులపై ఈటలకు పాత పగలు చాలానే ఉన్నాయంటున్నారు. తనను పార్టీ నుంచి వెళ్లగొట్టిన గులాబీ బాస్‌పై రివేంజ్‌కు ఇదే కరెక్ట్ ఛాన్స్ అనుకుంటున్నారా? పదవుల కోసం మిత్రుడికి వెన్నుపోటు పొడిచిన హరీశ్‌రావుతో ఈటల ఆటాడుకుంటారా?

# మళ్ళీ మొదటికొచ్చిన భేతాళ ప్రశ్న.. బీజేపీ అధ్యక్షుడు ఎవరు ?




హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు ఎత్తేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా రెండేళ్ళు అయినా అవకుండానే అట్టర్ ఫ్లాప్ సినిమా చూపిస్తోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మూడు ముక్కల ఆటలో మునిగి తేలుతోంది. మరో వంక కాళేశ్వరం మొదలు కారు రేసు వరకు అనేక అవినీతి ఆరోపణలు, విచారణలు బీఆర్ఎస్ ను వెంటాడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కమ్యూనిస్ట్ పార్టీలు ఉండీ లేనట్టుగానే ఉన్నాయి. అయితే కాంగ్రెస్,కాదంటే బీఆర్ఎస్ పంచన చేరడం మినహా లెఫ్ట్ పార్టీలకు మరో దారి కనిపించడం లేదు. ఒక విధంగా చూస్తే.. ఇప్పటికిప్పుడు అలాంటి పరిస్థితి లేక పోయినా, రాష్ట్ర రాజకీయాల్లో మెల్లమెల్లగా రాజకీయ శూన్యత ఏర్పడే సంకేతాలు అయితే కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రంలో ప్రభావం చూపగల పార్టీ ఏదైనా ఉందంటే.. అది బీజేపీ ఒక్కటే. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారు. అయితే.. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా.. కమల దళానికి అన్నీ ఉన్నాయి కానీ, సమర్ధ నాయకత్వమే కరవైంది. అలాగని నాయకులు లేరా అంటే ఉన్నారు. బీజేపీలో పుట్టి బీజేపీలో ఎదిగిన నాయకులు ఉన్నారు. కలిసొచ్చే కాలమొస్తే నడిచొచ్చే కొడుకు పుడతాడు అన్నట్లు ఇతర పార్టీలలో ఎదిగొచ్చిన సీనియర్ నాయకులూ ఉన్నారు. అయితే.. నాయకుల మధ్య ఐక్యత లేదు. నిజానికి.. ఐక్యత లేక పోవడం వల్లనే 2023లో చేతిదాక వచ్చిన ముద్ద నోటికి చేరకుండానే జారి పోయింది. ఈ మాట అన్నది మీరో నేనో, ఇంకెవరో కాదు.. సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీ. అవును.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నాయకులు తనను కలిసిన సందర్భంలో స్వయంగా మోదీనే చేతికి అందివచ్చిన అవకాశాన్ని రాష్ట నాయకులు చేజార్చుకున్నారని అన్నారని అప్పట్లో వార్తలొచ్చాయి. నిజానికి.. బీజేపీ రాష్ట్ర నాయకుల మధ్య విబేధాలు, అంతర్గత కుమ్ములాటల కారణంగానే, పార్టీ 2023 ఎన్నికల్లో అందివచ్చిన అవకాశాన్ని అందుకోలేక పోయిందని అందరూ అంగీకరిస్తున్న విషయమే. ఆ కారణంగానే పార్టీ అధిష్టానం ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్షుని మార్చింది. బండి సంజయ్ ని తప్పించి, కిషన్ రెడ్డి చేతికి పార్టీ పగ్గాలు అప్పగించింది. బండి సంజయ్ నాయకత్వంలో తక్కువలో తక్కువ కనీసం 25నుంచి 30 సీట్లు అవలీలగా గెలుస్తుందన్న ధీమాతో ఉన్న సమయంలో ఆయనను అధ్యక్ష పదవి నుంచి తప్పించి తప్పు చేసిందని పార్టీలో ఇప్పటికీ ఆవేదన వ్యక్తమవుతోంది. ఆత్మహత్యా సదృశ్యమైన నిర్ణయం ఎందుకు, ఎవరి ప్రోద్బలంతో తీసుకుందో ఏమో కానీ.. అది పార్టీ చరిత్రలో ఒక చారిత్రక తప్పిదంగా మిగిలిపోయిందని పార్టీ పట్ల నిబద్దత గల సీనియర్ కార్యకర్తలు ఇప్పటికీ వాపోతూనే ఉన్నారు. అలాగని కిషన్ రెడ్డి అసమర్ధుడని కాదు. పార్టీ పట్ల ఆయనకు విధేయత లేదనీ కాదు. అయితే.. బండి సంజయ్ ను తప్పించడంతో కార్యకర్తలు ఒక్కసారిగా డీలా పడిపోయారు. మరో వంక కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి బీఆర్ఎస్ కు అక్రమ సంబంధాన్నిఅంటగట్టింది. కేసీఆర్ కోరిక మేరకే బీజేపీ నాయకత్వం బండిని తప్పించారని, ప్రచారం సాగించింది. బీజేపీకి వేసే ఓటు బీఆర్ఎస్ ఖాతాలోకి చేరుతుందని కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా రేవంత్ రెడ్డి విమర్శలను జనం విశ్వసించారు. కాంగ్రెస్ సాగించిన ప్రచారం ఫలితంగా, బీఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకత బీజేపీనీ తాకింది. దీంతో 2019 లోక్ సభ, జీహెచ్ఎంసి ఎన్నికలు, దుబ్బాక, హుజూర్ నగర్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన బీజేపీ.. వెనక్కిపోయి, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యామ్నాయంగా ముందు కొచ్చింది. అదే ఊపులో అధికారాన్నీ హస్తగతం చేసుకుంది. బీజేపీ కేవలం ఎనిమిది అసెంబ్లీ సీట్లకే పరిమితం అయింది. అయితే.. ఆ తర్వాత ఆరేడు నెలలకు జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ మళ్ళీ పుంజుకుంది. కాంగ్రెస్ తో సమానంగా ఎనిమిది లోక్ సభ స్థానాలను గెలుచుకుంది. సరే.. అదంతా చరిత్ర. గతం గతః అనుకున్నా.. ఇప్పటికైనా బీజేపీ నాయకత్వం కళ్ళు తెరిచిందా అంటే అదీ లేదు. కాషాయ పార్టీలో ఇప్పటికీ కుమ్ములాటలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరకు, రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక సంవత్సరకాలంగా ఒక ప్రహసనంలాగా సాగుతోంది. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, కొత్తకొత్త ఫార్ములాలు తెరపైకొస్తున్నాయి. కొంత కాలం పాత, కొత్త లెక్కలు.. ఆ తర్వాత బీసీ–ఓసీ ఈక్వేషన్లు.. ఇలా అనేక కోణాల్లో ఆలోచనలు అయితే సాగుతున్నాయి కానీ. నిర్ణయం మాత్రం జరగలేదు. మరో వంక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరు ఇంచుమించుగా ఖరారు అయినట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆశీస్సులతో ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఖారైనట్లు పార్టీలో ప్రచారం జరిగింది. నిజానికి స్వయంగా ఈటల కూడా అదే విశ్వాసంతో ఉన్నారు. అయితే.. వినాయకుడి పెళ్ళికి అన్నీ విఘ్నాలే అన్నట్లు ఈటల పేరు ఖరారై, ఇక రేపోమాపో ప్రకటన వెలువడుతుందని అనుకుంటున్న సమయంలో పహల్గాం ఉగ్రదాడితో , ప్రకటన వాయిదా పడింది. ఇప్పుడు మళ్ళీ అంతా ఒకే అనుకుంటున్న సమయంలో కాళేశ్వరం కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటుగా.. టీఆర్ఎస్' తొలి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన,ఈటల రాజేందర్ కు నోటీసులు జారీ చేసింది. వచ్చే నెల (జూన్) 9 న విచారణకు హాజరు కావాలని కమిషన్ ఆదేశించింది. దీంతో మరో 'సారీ' ప్రకటన వాయిదా పడవచ్చని అంటున్నారు. మరోవంక.. ఇదే సమయంలో ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రఘునందన రావు, డీకే అరుణ కూడా పోటీలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ప్రధాన పోటీ మాత్రం ఇప్పటికీ.. ఈటల వర్సెస్ బండి గానే సాగుతోందని అంటున్నారు. అయితే చివరకు ఏమి జరుగుతుంది? బీజేపీ అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుంది? అంటే, అదో సమాధానం లేని భేతాళ ప్రశ్న..అంటున్నారు.

# జనసేనకు కొత్త బలం ఇస్తున్న టీడీపీ రాజకీయం



అమరావతి,తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు తెలివి తేటలను రాజకీయ వ్యూహాలను ఎవరూ తక్కువ చేయలేరు. ఆయనను అపర చాణక్యుడు అని కూడా అంటారు. అయితే చంద్రబాబు టీడీపీ కూటమిని కట్టిన తరువాత గతానికి కాస్తా భిన్నంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. ఆయన ఎక్కువగా జనసేనకు బీజేపీకి ప్రాధాన్యత ఇస్తున్నారు.బాబు చూపు ఇపుడు వైసీపీ మీదనే ఉంది. ఏపీలో జగన్ ని రాజకీయంగా బలహీనం చేయాలని ఆయన ఆలోచిస్తూ ఆ దిశగానే రాజకీయం చేస్తున్నారు. ఈ క్రమంలో తెలియకుండానే జనసేనకు బీజేపీకి సరికొత్త బలాన్ని ఇస్తున్నామన్న సంగతిని మరచిపోతున్నారు అని అంటున్నారు. సరిగ్గా ఇదే విషయాన్నే సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధినాయకత్వానికి గుర్తు చేస్తున్నారు.బాబు వ్యవహార శైలి టీడీపీ తీరు మీదనే జ్యోతుల నెహ్రూ ప్రశ్నలు సంధించారు అని అంటున్నారు. పొత్తులు అంటే టీడీపీ నిర్వీర్యం కాకూడదు కదా అని ఆయన అంటున్నారు. వాస్తవానికి చూస్తే గోదావరి జిల్లాలలో జనసేన బలంగా ఉంది. ఆ పార్టీకి ఒక బలమైన సామాజిక వార్గం దన్నుగా ఉంది. మొత్తం 34 అసెంబ్లీ సీటు అయిదు ఎంపీ సీట్లు ఇక్కడ ఉన్నాయి.జనసేన కూడా వ్యూహం ప్రకారమే గోదావరి జిల్లాల నుంచే తన బలాన్ని పెంచుకుంటూ వస్తోంది. దానికి టీడీపీ రాజకీయం ఊతమిస్తోంది జనసేన ఉంది కదా అని ఒక బలమైన సామాజిక వర్గానికి టీడీపీలో మంత్రి పదవులతో సహా కీలక అవకాశాలలో కోత పడుతోంది.అయితే పొత్తులు అన్నవి ఎల్లకాలం ఉండవని బాబు లాంటి వారికి తెలియనివి కావు అని అంటున్నారు. ఏపీలో టీడీపీకి వైసీపీ మాత్రమే ప్రత్యర్ధి అనుకోవడం కూడా పూర్తి స్థాయి రాజకీయ వ్యూహం కాదని అంటున్నారు. జనసేన కూడా బలమైన ప్రత్యర్ధిగా భవిష్యత్తులో అవతరిస్తుంది అన్న సత్యాన్ని కావాలనే టీడీపీ పెద్దలు విస్మరిస్తున్నారా అని కూడా చర్చ సాగుతోంది.నిజానికి పవన్ కి రాజకీయం తెలియదు అనుకుంటే పొర్పాటు అంటున్నారు. ఆయన చాలా చాకచక్యంగా పదేళ్ళ తన రాజకీయ జీవితంలో బాబు తరువాత స్థానం అయిన ఉప ముఖ్యమంత్రి హోదాను అందుకున్నారు. తాను లేకపోతే టీడీపీకి అధికారం లేదన్న ఆలోచనలకు కలిగించారు. అలాగే కేంద్ర స్థాయిలో బలమైన బీజేపీతో గట్టి స్నేహ బంధం కలిగి ఉన్నారు.పవన్ కి గ్లామర్ ఉంది. పొలిటికల్ గా బలమైన సామాజిక వర్గం దన్ను ఉంది. బలమైన ప్రాంతాలలో జనసేన ఉనికి ఉంది. దాంతో జగన్ తో సమానంగా పవన్ కూడా టీడీపీకి సవాల్ విసరగలరు అన్న దానిని టీడీపీ విస్మరిస్తోందా అన్నదే టీడీపీ సీనియర్ల విశ్లేషణగా ఉంది అని అంటున్నారు.నిజానికి పొత్తులు కుదిరి ఒకసారి అధికారంలోకి వచ్చాక టీడీపీ మిత్రులకు దూరంగా పెడుతుంది. కానీ ఈసారి చిత్రంగా చంద్రబాబు తనతో పాటుగా సమానంగా మిత్ర నేతలను గౌరవిస్తున్నారు. పవన్ ఫోటో ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతీ ఆఫీసులో ఉంచారు. అలాగే ఏ మీటింగ్ జరిగినా ప్రోటోకాల్ పాటించి పవన్ కి తన పక్క సీటు కేటాయించాలని ఆదేశించారు. జనసేనకు ఇచ్చిన మంత్రిత్వ శాఖలు కూడా కీలకమైనవి అని అంటున్నారు. అలాగే నామినేటెడ్ పదవులలో కూడా ముఖ్యమైనవి జనసేనకు చాలానే దక్కాయని అంటున్నారు. ఇలా కేవలం 21 మంది ఎమ్మెల్యేలతోనే జనసేన టీడీపీతో సమానంగా రాజకీయ రాజసాన్ని ప్రదర్శిస్తోంది. పొత్తులు స్నేహాలు ఇలాగే కొనసాగితే ఏ రకమైన ఇబ్బందులు ఉండవు. కానీ రాజకీయాల్లో దేనినీ శాశ్వతం అని ఎవరూ చెప్పలేరు.అలా కథ అడ్డం తిరిగితే మన పరిస్థితి ఏంటన్నదే టీడీపీ సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. అందుకే వామపక్షాలను పొత్తు పేరుతో పిలిచి నిర్వీర్యం చేసినట్లుగా ఈ మిత్రులను చేయాలని వారు కోరుతున్నట్లుగా ఉంది. కానీ బాబు మాత్రం అలా చేయడం లేదు అంటున్నారు. బీజేపీకి రెండు రాజ్యసభ ఎంపీలు ఇవ్వడం కూడా అందులో భాగమే అంటున్నారు.ఒక్కసారి వైసీపీ కనుక ఏపీలో బలహీనం అయితే ఆ ప్లేస్ లోకి కచ్చితంగా జనసేన బీజేపీ కాంబో వస్తుందని కూడా అంటున్నారు అపుడు వైసీపీ కంటే బలమైన ప్రత్యర్ధులుగా వారిని చూడాల్సి ఉంటుందని చెబుతున్నారు. అయితే చంద్రబాబు 2019 నాటి ఎన్నికల ఫలితాలను చూసుకుంటే ఈ రెండు పార్టీలు లేకుండా అధికారంలోకి రావడం జరగదని భావిస్తూ వారికి పెద్ద పీట వేస్తున్నారు అని అంటున్నారు. మరి బాబు రాజకీయ ఈక్వేషన్స్ ఏమిటో తెలియక తమ్ముళ్ళు తికమక పడుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు



న్యూఢిల్లీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు.న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ– అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు– వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు– క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు– చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024–29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు–కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు–లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ– నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు–, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి ముున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాకిస్తాన్ ది అంతా నాటకమే..యూఎన్ లో విరుచుకుపడ్డ భారత్

న్యూఢిల్లీ,ఉగ్రవాదులను తమ పౌరులుగా మర్యాదలు చేసే పాకిస్తాన్ కు ప్రజల ప్రాణాల గురించి మాట్లాడే హక్కు లేదని భారత్ ఆరోపించింది. ఐక్యరాజ్య సమితిలో సాయుధ సంఘర్షణలో పౌరుల రక్షణ అంశంపై చర్చలో ఈ వ్యాఖ్యలను చేసింది. ఎంత చెప్పినా పాకిస్తాన్ కాశ్మీర్ అంశం గురించి మాత్రం మాట్లాడుతూనే ఉంది. భారత్ తో చర్చ కాకుండా అన్నిచోట్లా నోటికొచ్చినట్లు మాట్లాడుతోంది. ఐక్యరాజ్యసమితిలో పాక్ రాయబారి అసిమ్ ఇఫ్తికర్ అహ్మద్ మరోసారి కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటూ ఈ మధ్య కాలంలో భారత్, పాకిస్తాన్ మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. దీనికి భారత్ ధీటుగా సమాధానం ఇచ్చింది. అసలు పాకిస్తాన్ కు మాట్లాడే హక్కు లేదని కూడా చెప్పింది.

**లోపల ఉగ్రవాదంతో సహవాసం..పైకి సూక్తులు..**

ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ...పాకిస్తాన్ అనవసరంగా మాట్లాడుతోందని అన్నారు. భారత్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని అన్నారు. ఎప్పటి నుంచో భారత్ ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా పోరాడుతోంది. కానీ పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రజల్లా పెంచిపోషిస్తోంది. అలాంటి వారికి అసలు మాట్లాడే హక్కు ఎక్కడ నుంచి వస్తుందని హరీశ్ విరుచుకుపడ్డారు. పహల్గాం దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్ ను నిర్వహించి పాక్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. కానీ పాకిస్తాన్ ఏం చేసింది..ఈ దాడుల్లో మృతిచెందిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ సీనియర్ ప్రభుత్వ, పోలీసు, సైనిక అధికారులు




హాజరై నివాళులర్పించారు. ఉగ్రవాదులు, పౌరుల మధ్య తేడాను గుర్తించని ఆ దేశానికి మమ్మల్ని విమర్శించే అర్హత లేదు అని హరీశ్ అన్నారు. పాకిస్తాన్ ది అంతా కపటత్వమని..చేసినదంతా చేసి ఇప్పుడు సూక్తులను వెల్లడిస్తోందని హరీశ్ విమర్శించారు. ఈ మధ్య కాలంలో జరిగిన ఘర్షణల సమయంలో కూడా సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. గురుద్వారాలు, దేవాలయాలు, సైనిక స్థావరాలను కావాలనే లక్ష్యంగా చేసుకొందని తెలిపారు. వీటిల్లో 20 మందికి పైగా మృతి చెందారు...80 మందికి పైగా గాయపడ్డారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాఖ్య కలిసి పోరాడాలని...వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్ పిలుపునిచ్చారు.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ సంక్షోభం..ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా అల్లర్లకు కుట్రలు!




ఢాకా, బంగ్లాదేశ్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడిన నేపథ్యంలో దీనికి నిరసనగా శనివారం (మే 24) రాజధాని ఢాకాలో ర్యాలీ జరిగింది ఆయన మద్దతుదారులు ప్రకటించారు. యూనస్‌ను ఐదేళ్లపాటు పదవిలో ఉంచాలి, ముందు సంస్కరణలు–తర్వాతే ఎన్నికలు అంటూ నిరసనకారులు తమ పోస్టర్లలో డిమాండు చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకర్–ఉజ్ ??జమాన్ బుధవారం పిలుపునిస్తూ దేశ భవిష్యత్తు అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వానికి మాత్రమే పునరుద్ఘాటించిన నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బంగ్లాదేశ్ అనధికార ప్రధానమంత్రిగా కొనసాగుతున్న యూనస్ పదవీకాలం ముగిసిపోతుంది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శనివారం యూనస్ మద్దతుదారులు ఆర్మీ కంటోన్‌మెంట్ వరకు నిర్వహించే ర్యాలీ ఎటువంటి హింసాత్మక ఘటనలకు దారితీస్తుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది.

**ఆర్మీ చీఫ్‌పై తిరుగుబాటు?**

విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారిన దరిమిలా సైన్యం నుంచి వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామా చేసిన ప్రధాని షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న దేశం విడిచి భారత్‌కి పారిపోయారు. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యత సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నందున రాజీనామా చేయడం యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ ??పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లాం బీబీసీకి తెలిపారు.'ఎన్‌సీపీకి సారథ్యం వహించేందుకు నహీద్ ఫిబ్రవరిలో యూనస్ క్యాబినెట్‌కి రాజీనామా చేశారు. గురువారం ప్రభుత్వ అతిథి గృహం జమునలో యూనస్‌తో సమావేశమైన నహీద్ పదవిలో కొనసాగవలసిందిగా అభ్యర్థించారని సమావేశానికి హాజరైన మరో ఎన్సీపీ నాయకుడు అరీఫుల్ ఇస్లాం అదీబ్ అన్నారు. తాను పదవిలో కొనసాగలేనని, మరో ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని విద్యార్థి నాయకులే ఏర్పాటు చేసుకోవాలని యూనస్ కోరినట్లు బంగ్లాదేశ్ దినపత్రిక ప్రొథోమ్‌పత్రిక విడుదలైంది.

**వాడుకుంటున్న యూనస్!**

విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను తన సొంత సైన్యంగా వాడుకుంటున్న యూనస్‌లో ఎన్నికలు నిర్వహించకుండా అధికారంలో కొనసాగేందుకు

# మానవత్వం మరిచిన పాక్.. 220 మంది ప్రాణాలతో చెలగాటం..

న్యూఢిల్లీ,ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు సద్దుమణిగినా కోల్డ్ వార్ సాగుతూనే ఉంది. భారత్ సింధూ జలాల ఒప్పందం, ఎయిర్‌స్పేస్ బ్యాన్ తదితర విషయాల్లో కఠిన వైఖరితో ముందుకెళ్తోంది. ఇది మనసులో పెట్టుకున్న పొరుగు దేశం అమానవీయ చర్యకు పాల్పడింది. మీ గగనతలంలోకి అనుమతించకపోతే 220 మంది ప్రాణాలకు గాల్లో కలిసే ప్రమాదముందని ఇండిగో పైలట్ అభ్యర్థించినా కనికరించలేదు. చివరకి ఏమైందంటే..భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసి పాకిస్థాన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని పదే పదే గొంతు చించుకుంటోంది పొరుగు దేశం. సింధూ నది నీళ్లు ఆపేయవద్దని పదే పదే విజ్ఞప్తి చేస్తోంది. ఉగ్రవాదల నిర్మూలనకు సహకరించే వరకూ నీళ్లు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేసేసింది భారత్. తాజాగా ఎయిర్‌స్పేస్ బ్యాన్ నూ పొడిగించింది. అయితే, ఇదే సమయంలో ఓ అనూహ్య ఘటన జరిగింది. దేశరాజధాని ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్తున్న ఇండిగో విమానం వడగళ్ల వర్షం కారణంగా అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. మరో మార్గం లేక గగనతలంలోకి అనుమతించమని ఇండిగో అధికారులు పాకిస్థాన్‌ను అభ్యర్థించారు. లేకపోతే 220 మంది ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదముందని వేడుకున్నారు. అయినా, దాయాది దేశం కనికరించలేదు.

**227 మంది ప్రాణాలు గాల్లో.. కనికరించని పాక్..**

బుధవారం నాడు 227 మందికిపైగా ప్రయాణీకులతో ఇండిగో 6ఇ 2142 విమానం రాజధాని ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయల్దేరింది. అమృత్‌సర్ మీదుగా వెళ్లే సమయంలో విమానం అకస్మాత్తుగా కుదుపుకు లోనయినట్లు పైలట్ గుర్తించారు. చూస్తే వాతావరణ పరిస్థితులు చకచకా మారిపోతున్నాయి. దట్టంగా కమ్ముకున్న మబ్బుల మధ్య గమ్యం చేరుకోవడం కష్టంగా మారింది. దీనికి తోడు విమానం తలకిందులు అవుతుందేమో అనేంతలా ఉరుములు, మెరుపులు,



ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన. వాతావరణ గండం నుంచి బయటపడాలంటే ల్యాండ్ చేయక తప్పని పరిస్థితి. మరో ప్రాంతానికి వెళ్లే దారి లేక తప్పనిపరిస్థితుల్లో పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించడానికి లాహోర్ ATCని సాయమందించమని కోరారు ఇండిగో అధికారులు. కానీ, లాహోర్ ATC కాస్త కూడా కనికరం లేకుండా వారి అభ్యర్థనను తిరస్కరించారు.

**విమానంలో 5 మంది ఎంపీలు..**

దీంతో అల్లకల్లోల వాతావరణ పరిస్థితుల్లోనే పైలట్లు ఇండిగో విమానాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఉరుములు, మెరపులు, వడగళ్ల వాన మధ్యే నడిపారు. ఆ సమయంలో విమానం ఒకేసారి వేల అడుగుల ఎత్తులో నుంచి వేగంగా పడిపోవడం ప్రారంభమైంది. ఒక పక్క ప్రయాణీకులు ప్రాణాలు పోతాయనే భయంతో గట్టిగా కేకలు వేస్తున్నా పైలట్లు ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రమాదకర పరిస్థితుల్లో చాకచక్యంగా విమానాన్ని నడపి సురక్షితంగా ల్యాండ్ చేశారు. 227 మంది ప్రయాణీకులను రక్షించారు. ఈ ప్రయాణీకుల్లో 5 మంది టీఎంసీ (తృణమూల్ కాంగ్రెస్) ఎంపీలు కూడా ఉన్నారు.

Printed, Published & Owned by MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From SPOORTHI PUBLICATIONS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: MEDE SHANTHI KUMAR.